క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ అరుణ

చెన్నారావుపేట : మండలంలోని ధర్మతండా గ్రామపంచాయతీ పరిధిలో సీసీరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఆంగోత్ అరుణ వీరాసింగ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని భూక్యా రామోజీ ఇంటి నుంచి భూక్యా దస్రు ఇంటి వరకు 100మీటర్ల పొడువు సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండీ హిమాంసాహెబ్ భార్య లాల్‌బీ ఇటీవల మృతిచెందింది. కాగా ఆదివారం కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం 50కేజీల బియ్యం, రూ.2,500లు ఆర్థికసాయం అందజేశారు. మునిత, తీగల సాయిలు, బండి కుమార్, సుతారి యాదగిరి, పుల్లూరు దామోదర్, షాపురం సాయిలు, శేఖర్, దొనగాని నారాయణ, దురిశెట్టి రమేష్, సల్ల కొంరయ్య, బొమ్మెర శ్రీను, గారె నాగరాజు, ఆకారపు ఎల్లయ్య, బండి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన కొల్లూరి యాకాంతం ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు ఓయూ జేఏసీ చైర్మన్ ఓరుగంటి కృష్ణ బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని ములుగు ఎమ్మెల్యే సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఆదివారం బాధిత కుటుంబానికి రూ.5వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకలు ఉన్నారు.

చేతిపంపునకు మరమ్మతు



సంగెం : మండలంలోని ఆశాలపల్లి హనుమాన్ దేవాలయం వద్ద గల చేతిపంపు రిపేర్ కారణంగా పనిచేయడం లేదు. కాగా ఆదివారం సర్పంచ్ కిశోర్‌యాదవ్ దగ్గరుండి చేతి పంపును మరమ్మతు చేయించారు.

చెరువు తూముకు..

సంగెం మండలంలోని ఆశాలపల్లి కొత్తచెరువు తూములు తుప్పు పట్టి పనికి రాకుండా ఉన్నాయి. వానాకాలంలో తూము షట్టర్ తెరిచినపుడు సరిగ్గా తెరుచుకోవడం లేదని రైతులు ఆందోళన చెందారు. దీంతో ఆదివారం ఐబీ ఏఈ సాయిరాజ్ కొత్త చెరువును సందర్శించి సర్పంచ్ సమక్షంలో తూమును పరిశీలించారు. తూము షట్టర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త షటర్లు బిగిస్తామని సర్పంచ్ కిశోర్‌యాదవ్ తెలిపారు.

సర్టిఫికెట్ల అందజేత



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని మోడల్ స్కూల్ ఆవరణలో షటోకాన్ జపాన్ కరాటే డూ ఇండియా హంబు సంస్థ ఆదివారం బ్లాక్ బెల్ట్ డిప్లొమా గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు మూమెంట్స్ కటాస్ కుమితే విభాగాల్లో పాల్గొని ప్రతిభ చూపారు. కాగా వీరికి బ్లాక్ బెల్ట్ డిప్లొమా సర్టిఫికెట్లు అందజేసినట్లు ఎగ్జామినర్ రచ్చ శ్రీనుబాబు తెలిపారు.

జోరుగా బెల్ట్ షాపులు

నర్సంపేట : నర్సంపేటలో విచ్చల విడిగా బెల్ట్ షాపులు విస్తరిస్తున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని జనతా యూత్ కార్యనిర్వహక కార్యదర్శి కోరుపోజు సురేష్ అన్నారు. ఈ మేరకు పట్టణంలో యూత్ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణం, చుట్టు పక్కల గ్రామాలలో బెల్ట్ షాపులు విస్తరించి యువత పెడదారి పడుతున్నారన్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులు, బెల్ట్ షాపులలో సిట్టింగ్‌లపై కఠిన చర్యలు తీసుకొని అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వలబోజు మధు, కళాధర్, హరిప్రసాద్, పవన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'అరూరి'కి ఆహ్వానం

పర్వతగిరి : మండలంలో ఈనెల 14వ తేదీన జరిగే కౌండిన్య గౌడ పరపతి సంఘం నాలుగో వార్షిక ఉత్సవానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆదివారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

'ఆసరా' అందేదెప్పుడో?

- ఏడాదిగా తెరుచుకోని వెబ్‌సైట్
- అర్హులకు తప్పని ఎదురుచూపులు
- కొత్తవారి దరఖాస్తుకు ఇక్కట్లు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న అర్హులు


వృద్ధురాలికి పింఛన్ ఇస్తున్న బీపీఎం బాబు (ఫైల్)

నల్లబెల్లి : వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, బీడీ కార్మికులు ఇతర వర్గాలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వ ఆసరా పింఛన్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అర్హులైన వారికి సాయం అందిస్తోంది. అయితే కొత్తగా అర్హత కలిగిన వారు ఏడాదిగా నిరీక్షణ తప్పడం లేదు. పింఛన్ మంజూరు కోసం ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు అందించిన వారు ఆశతో ఏడాదిగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతూనే ఉన్నారు. కార్యాలయానికి రాలేని పరిస్థితుల్లో ఉన్నవారు అధికారులకు ఫోన్ చేసి తరుచుగా సమాచారం అడుగుతున్నారు. అధికారులు చేసేది ఏమిలేక పింఛన్ మంజూరు చేసేందుకు వెబ్‌సైట్ పనిచేయడం లేదని, ప్రభుత్వం అనుమతి ఇవ్వగానే మంజూరు చేస్తామని సర్దిచెప్పి పంపిస్తున్నారు. ఇప్పటికే నల్లబెల్లి ఎంపీడీఓ కార్యాలయంలో పింఛన్ మంజూరు కోసం 382మంది అర్హులు దరఖాస్తులు చేసుకున్నారు. వెబ్‌సైట్ నిలిపివేయడంలో అధికారులు దరఖాస్తులను ఆన్‌లైన్ చేయలేకపోతున్నారు. అర్హుల దరఖాస్తులు కార్యాలయానికే పరిమితమయ్యాయి. తమకు ప్రభుత్వం పింఛన్ మంజూరు చేస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నారు. అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని కోరుతున్నారు.

గతంలో ఇలా..

పింఛన్‌కు అర్హులైన వారు గతంలో గ్రామీణ ప్రాంతాల వారు మండల పరిషత్, పట్టణ పరిధిలోని వారైతే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉండేది. ఆయా కార్యాలయాల్లో అందిన దరఖాస్తులను సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారించి అర్హుల పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసేవారు. వారి వివరాలను డీఆర్‌డీఏ కార్యాలయానికి, అక్కడి నుంచి సెర్ప్ కార్యాలయానికి అర్హత గల జాబితాను పంపించేవారు. ఆన్‌లైన్‌లో జాబితాను పరిశీలించిన అధికారులు ఆసరా పింఛన్ మంజూరు చేసేవారు. అయితే 2022 ఆగస్టులో పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే వెబ్‌సైట్‌ను ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుంచి పింఛన్ మంజూరు చేయాలని అర్హులైన వారు అధికారులకు తరుచుగా కలిసి మొరపెట్టుకుంటున్నారు.

స్పౌజ్‌కు అనుమతి

కొత్త పింఛన్ దరఖాస్తులు స్వీకరించని ప్రభుత్వం ఇటీవల ఓల్డ్ ఏజ్ పెన్షన్ (వృద్ధాప్య) స్పౌజ్ పింఛన్ మంజూరుకు అనుమతినిచ్చింది. ఓఏపీ పొందే వారిలో భర్త మరణిస్తే భార్యకు పింఛన్ మంజూరు చేస్తున్నారు. మిగతా వారికి ఇది వర్తించకపోవడంతో అర్హులు ఆందోళన చెందుతున్నారు.



ఈమె పేరు శేరిఫా. మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన ఈమె భర్త ఏడాదిన్నర క్రితం మృతి చెందాడు. ఇద్దరు పిల్లలున్నారు. వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లగా ప్రభుత్వం వెబ్‌సైట్ నిలిపివేసిందని సిబ్బంది చెప్పారు. దీంతో పింఛన్ మంజూరు చేయాలని ఏడాదిగా అధికారులకు విన్నవిస్తూనే ఉంది. అయినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇది కేవలం ఈమె ఒకరి సమస్యే కాదు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి వారు అనేక మంది ఉన్నారు.

అనుమతి రాగానే ఆన్‌లైన్ చేస్తాం..



ప్రభుత్వం కొత్తగా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే వెబ్‌సైట్‌ను నిలిపివేసింది. ఈ విషయం తెలియక అర్హులైన వారు తరుచుగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన వారందరికి నూతనంగా ఆసరా ఫించన్ మంజూరు చేస్తాం.

– విజయ్‌కుమార్, ఎంపీడీఓ, నల్లబెల్లి

రోడ్ల నిర్మాణంలో జాప్యం వద్దు

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి


అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట : నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన రోడ్ల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బీటీ, సీసీ రోడ్లు, నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనుల పురోగతిపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో ఆదివారం సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిన, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయిన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తప్పవన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో బురదమయంగా మారి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న రోడ్లను గుర్తించి వెంటనే సీసీ రోడ్లను నిర్మించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలు, శిథిలావస్థలో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనాల స్థానంలో కొత్త గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ, డీఈలు, ఏఈలు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి సన్మానం

నర్సంపేట నియోజకవర్గానికి వైద్యకళాశాల తీసుకువచ్చిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పట్టణ ఉద్యమ నాయకులు శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. కార్యక్రమంలో అప్పాల సుదర్శన్, రావుల సతీష్, బైరి తిరుపతిరెడ్డి, పుట్టపాక కుమారస్వామి, షేక్ ఇర్ఫాన్, పులిగిల్ల యాదగిరి, మేడిద శ్రీనివాస్, దొనాల రవి, ఆకారపు చందర్, ఎస్‌కె.బబ్లూ, పల్నాటి సాంబయ్య, గౌరబోయిన అశోక్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేమన రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

నర్సంపేటకు మెడికల్ కళాశాలను తీసుకువచ్చిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని డివిజన్ వేమన రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కె.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, నల్ల సుధాకర్‌రెడ్డి, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, దాసరి నర్సింహారెడ్డి, బీరం నాగిరెడ్డి, వీరమల్ల మాధవరెడ్డి, రాయిడి దుశ్యంత్ రెడ్డి, గోపు మధుకర్‌రెడ్డి, కొత్త రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిరుజల్లుకే చిత్తడిగా..



దుగ్గొండి : వానాకాలం రాకముందే గల్లి రోడ్లన్ని బురదను తలపిస్తున్నాయి.. స్థానికులు అడుగుతీసి అడుగు వేసేందుకు నానా అవస్థలు పడుతున్నారు. చిరుజల్లులకే అంతర్గత రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. దీంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో ముదిరాజ్ వీధిలోని రోడ్డు బురదమయంగా మారింది. దీంతో ఆ రోడ్డుపై నడిచేందుకు నానా కష్టాలు పడుతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి బురదరోడ్డుకు మరమ్మతులు చేయాలని, సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

గొత్తికోయల సేవలో.. నేతాజీ సర్వీస్ టీం


గొత్తికోయలకు సరుకులు అందజేస్తున్న సభ్యులు

గీసుకొండ : మండలంతో పాటు పలు జిల్లాలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న నేతాజీ సర్వీస్ బృందం గొత్తికోయల గూడాల్లోను సేవలు అందిస్తోంది. ఇప్పటికే పలువురికి రక్తదానం చేయడం, ఆయా ప్రాంతాల్లో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు. కాగా ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి, దండేపల్లి పరిధిలోని ఆదివాసీ గొత్తికోయల గూడెల్లో బడిఈడు పిల్లలకు పలకలు, నోట్ బుక్స్, క్రీడాసామగ్రిని, తల్లిదండ్రులకు నిత్యావసర సరుకులను అందజేసినట్లు నేతాజీ సర్వీస్ టీం అధ్యక్షుడు మొగసాని శంకర్ తెలిపారు. సభ్యులు బరుపటి అనిల్, చెల్పూరి హరీష్, టీమ్ చిల్డ్రన్ హ్యాపీనెస్ సెంటర్ ప్రతినిధి విరిల్లి శశిధర్‌రెడ్డి, వెంకటేశ్, సాయిచంద్, శివ పాల్గొన్నారు.

కేసు నమోదు

సంగెం : పత్తి చేనును ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో గడ్డి మందు పిచికారీ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై భరత్ తెలిపారు. మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గాయపు యశ్వంత్ రాజ్‌కు చెందిన పత్తి చేనుపై శనివారం రాత్రి గాయపు సుదన్‌రెడ్డి మరికొందరు గడ్డి మందు పిచికారీ చేశారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

తెరుచుకోని మీసేవ కేంద్రం

రెండేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల వాసులు


బుధరావుపేటలో మూసిఉన్న మీసేవ కేంద్రం

ఖానాపురం: ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రం సరిగా పని చేయడం లేదు. దాంతో ప్రభుత్వ పథకాలు పొందడానికి, ధ్రువపత్రాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో మీసేవ కేంద్రాన్ని గతంలో ఏర్పాటు చేశారు. అయితే, సుమారు రెండేళ్లుగా మీసేవ కేంద్రం సరిగా తెరుచుకోవడం లేదు. నెలలో రెండు, మూడు రోజులు మాత్రమే తెరిచి ఉంచి మూసివేస్తున్నారు. ఈక్రమంలో ధ్రువ పత్రాలు, ప్రభుత్వ పథకాల కోసం చుట్టుపక్కల గ్రామాల్లోని మీసేవ సెంటర్లకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. అనేక రోజులుగా మీసేవ కేంద్రం తెరుచుకోనప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

వైభవంగా మహంకాళి బోనాలు

శాయంపేట : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఆదివారం శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య మాట్లాడుతూ.. అమ్మవారి చల్లని దీవెనతో గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తిని రజినిసత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మకంటి పోశాలు, వైస్ చైర్మన్ బొమ్మకంటి శ్రీకాంత్, ఆలయ పూజారి గూడా వాసుదేవమూర్తి, రాఘవేంద్ర శర్మ, గ్రామస్తులు బొమ్మకంటి రాజేందర్, ఆనందం, సంపత్, నరేష్, రాజేందర్ భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ కమిటీల నియామకం


నూతన అధ్యక్షులతో వెంకటయ్య

వర్ధన్నపేట : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రెండో విడత గ్రామ కమిటీల నియామకం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం ల్యాబర్తి, కొత్తపల్లి, నల్లబెల్లి, ఉప్పరపల్లి, చెన్నారం గ్రామాల్లో చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి, నూతన కొత్త రేషన్ కార్డుల పంపిణీ, దళితబంధు, డబుల్ బెడ్రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి తదితర పథకాలను అమలు చేయలేదని క్షేత్రస్థాయిలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న నాలుగు నెలల్లో ఎన్నికలు ఉండగా ఎమ్మెల్యే అరూరి రమేష్ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. దళితుల, అణగారిన కులాల ఓట్లు దండుకోవడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి బాబు, జిల్లా ప్రధాన కారదర్శి చిదుముళ్ల భాస్కర్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ జక్కి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కాగా ల్యాబర్తి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా చిదుముళ్ల వెంకన్న, కొత్తపల్లి బషిపాక రాములు, నల్లబెల్లి బిర్రు బాబు, ఉప్పరపల్లి చిన్నపెల్లి ఎల్లయ్య, చెన్నారం బర్ల బాబును నియమించారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి


విద్యార్థినులతో మాట్లాడుతున్న నాయకులు

చెన్నారావుపేట : నూతనంగా ఏర్పడిన సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎఫ్‌డీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాత శాలను సందర్శించి హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హాస్టల్‌లో విద్యుత్, తాగునీటి వసతి సరిగా లేదన్నారు. చుట్టు పక్కల ఓపెన్ డ్రెయినేజీ వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ప్రహరీ లేదన్నారు. హాస్టల్‌కు వెళ్లడానికి రోడ్డు సరిగా లేదన్నారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని, లేని ఎడల నూతన భవనాలు నిర్మించి హాస్టల్ నడుపాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు శ్యామ్, వంశీ, బిందు, రవీందర్, పేరెంట్స్ పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలి


నర్సంపేట రూరల్: సమ్మె చేస్తున్న జీపీ సిబ్బంది


చెన్నారావుపేట: సమ్మెలో పాల్గొన్న కార్మికులు


దుగ్గొండిలో..


నెక్కొండ: సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు, నాయకులు

నర్సంపేట రూరల్ : జీపీ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని మండల జేఏసీ నాయకులు జన్ను శ్రీనివాస్, నల్ల మహేందర్, పొన్నం ఆనంద్ అన్నారు. నర్సంపేట మండలంలోని గ్రామపంచాయతీ సిబ్బంది నిరవధిక సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరుకుంది. సిబ్బంది శనిగరం రాజేశ్వర్, ఎండీ యాకుబ్, నర్ర కృష్ణ, పోలబోయిన శ్రీనివాస్, కొర్ర వీరన్న, నాంపెల్లి శ్రీశైలం, ముత్తినేని రమేష్, నర్సయ్య, నరేష్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

చెన్నారావుపేట : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంచ దూడయ్య మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే జీపీ కార్మికులను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యక్షుడు గర్నెపల్లి రాజు, కార్యదర్శి కుసుమ సురేష్, అశోక్, రవి, తిరుపతి, కళ్యాణ్, శ్రీను, దేవ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఖానాపురం : జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మిక జేఏసీ అధ్యక్షుడు యాకయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఖానాపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. సమ్మెలో వెంకటాచారి, రాములు, వీరన్న, ఉస్మాన్, ఉపేందర్, యాకుబ్, వీరన్న, రాజు, స్వామి, రవి, అనిల్ పాల్గొన్నారు.

ఆదివారం సైతం..

రాయపర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు ఆదివారం సైతం నిరసన వ్యక్తం చేశారు. జీపీ ఉద్యోగ, కార్మిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య డిమాండ్ చేశారు. సమ్మెలో మండల అధ్యక్షుడు లక్ష్మణ్, గారె ఉపేందర్, శ్రీను, మహాత్మా, రత్నాకర్, సంపత్, పద్మ, రాములు, ఎల్లయ్య, బాబు, రాజు, అఖిల్, రమ, బాలాజీ, మహేందర్, నరహరి, యాకయ్య, మల్లయ్య, వీరస్వామి, కోమల, నర్సమ్మ, యాకాంతం, మధు, కుమార్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వంటావార్పు..

దుగ్గొండి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరింది. ఈసందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. వీరికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొళ్ల కొంరయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ నెలకు వేతనం రూ.19,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాదం రాజాలు, పొన్నం రమేష్, ముస్కు రాజు, కృష్ణమూర్తి, పుట్టపాక రాజేందర్, భిక్షపతి, సాంబయ్య, బాబురావు, నర్సయ్య, రమేష్, సంకెళ్ల స్వామి పాల్గొన్నారు.

సంగెంలో..

సంగెం : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఎదుట చేపట్టిన జీపీ కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం నాలుగో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా జేఏసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పోశాల రమేష్, గుగులోత్ సుమన్ మాట్లాడుతూ.. జీఓనంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వల్లెం సుధన్‌రెడ్డి, జాటోత్ నరేందర్, ఎరుకల రాజమౌళి, బొమ్మెర రవి, బోనాల రాజు, పాతూరి వెంకట్‌రావు, దామెర నరేందర్, వీరస్వామి, మామిండ్ల రమేష్, గుగులోత్ యాకుబ్, చిర్ర భిక్షపతి, మేడిది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


గీసుకొండలో..

గీసుకొండ : జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం నాలుగో రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో పంపు ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించబోమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ అలీ, మండల అధ్యక్షుడు కనకాచారి పలువురు పాల్గొన్నారు.


సంగెం: సమ్మెలో పాల్గొన్న కారోబార్లు, సిబ్బంది


ఖానాపురం: మాట్లాడుతున్న యాకయ్య


రాయపర్తిలో..

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి


భిక్షం (ఫైల్)

ఖానాపురం : చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అశోక్‌నగర్ గ్రామానికి చెందిన పెండ్లి భిక్షం(62) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 4న నాగలి కోల కర్ర కోసం గ్రామ శివారులో డ్యాం వద్ద ఉన్న తుమ్మచెట్టు వద్దకు వెళ్లాడు. చెట్టుకు ఉన్న కొమ్మ నరుకుతున్న క్రమంలో తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య కళమ్మ, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.